
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
3
ఆదివారం 24 ఆగస్టు 2025



నాగార్జున కొండలో పర్యాటకుల సందడి

విజయపురిసౌత్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున కొండలో శనివారం పర్యాటకులు సందడి చేశారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగసిరి, శాంతిసిరి, అగస్త్య లాంచీలలో వీరు నాగార్జున కొండకు చేరుకున్నారు. కొండపై గల మ్యూజియం, అనుపులోని మహాస్థూపం, అశ్వమేధ యజ్ఞశాల, బోధి వృక్షం, యాంపి థియేటర్ శ్రీరంగనాథస్వామి ఆలయం తిలకించారు. ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. లాంచీల ద్వారా పర్యాటక శాఖకు రూ. 45 వేల ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

ఇచ్చేదే కొసరు.. ఆపై కోతలా?

అసలే చేతికి వచ్చే జీతం తక్కువ.. ఆపై జీతాలకు ముఖ హాజరుతో కోతలు పడతాయని అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా క్రమబద్ధీకరణపై ఆశతో తక్కువ వేతనాలు అయినా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఆ జీతాలకూ కోత పడేలా ఉన్నతాధికారులు తీసుకుంటున్న నిర్ణయాలపై అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ఆర్ఎస్ పేరుతో ఇప్పటికే అధికారులు వేధిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అసంబద్ధ పని గంటలు, క్రమబద్ధీకరణ పెండింగ్‌పై ఆందోళనలో ఉన్న వారిని మరింత ఆవేదనకు గురి చేసేలా జీతాలకు ముఖ హాజరును ముడిపెడుతుండటంపై లెక్చరర్లు మండిపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా పలు నిబంధనలు అమలు చేసి ఉద్యోగులను ప్రభుత్వానికి దూరం చేసేందుకు ఉన్నత విద్యాశాఖలోని కొందరు ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జీతాలకు ముఖ హాజరు లింకుపై ఆగ్రహం

- జూనియర్ కళాశాల అధ్యాపకుల ఆందోళన
- అసంబద్ధ నిర్ణయాలపై ఇప్పటికే అసంతృప్తి



గుంటూరు సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ హాజరు (ఎఫ్ఆర్ఎస్ - ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం) ఆధారంగా జీతాలన్నట్లు వచ్చిన సమాచారంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 35 జూనియర్ కళాశాలలు ఉండగా 230 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, ఎక్కువ సంఖ్యలో బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. గతంలో కళాశాలలు పని వేళలు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండేవి. ఇప్పుడు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు పెంచారు. అయితే రవాణా సౌకర్యాలు లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎప్పటి మాదిరిగానే ఉదయం 10 గంటలకు కళాశాలకు వస్తున్నట్లు తెలుస్తుంది. అయినా అధ్యాపకులు 9 గంటల నుంచి పడిగాపులు కాయాల్సి వస్తోంది. అసంబద్ధంగా పని గంటలు ఎలా పెంచుతారని అధికారులపై ఇప్పటికే లెక్చరర్లు మంత్రులకు ఫిర్యాదు చేశారు. ఆ విషయం ఎటూ తేలకముందే జీతాలకు ముఖ హాజరు లింకుపెట్టడంపై ఆగ్రహం వెల్లువెత్తుతోంది.

ఐదు నిమిషాలు ఆలస్యమైనా..

ఎఫ్ఆర్ఎస్ అమలుతోనే గత జగన్ ప్రభుత్వంపై ఉద్యోగుల్లో వ్యతిరేకత నెలకొంది. ప్రభుత్వం మారిన తర్వాత కొంత మార్పులు వస్తాయని ఉద్యోగులు ఆశించారు. అయితే ఇందుకు విరుద్ధంగా (మిగతా 4వ పేజీలో)

ఎరువులు ఉన్నా.. విక్రయాలు లేవు

- ఈ-పోస్‌లో మారని సిబ్బంది వేలిముద్రలు
- జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో నిలిచిన విక్రయాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎరువులు అందవేమోనని ఆందోళనలో ఉన్న రైతులకు అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారింది. రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఉన్నా విక్రయాలు నిలిచిపోయాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో వందలాది మంది వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్లను ఇటీవల ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. సిబ్బందిని బదిలీ చేసినా వారికి అధికారాలు బదిలీ చేయకపోవడంతో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందాల్సిన సేవలు నిలిచిపోయాయి. బదిలీపై వచ్చిన ఉద్యోగుల వేలి ముద్రలు ఈ-పోస్‌లలో అప్‌లోడ్ చేయడాన్ని వ్యవసాయ, ఉద్యాన శాఖలు మరిచాయి. దీంతో రైతు సేవా కేంద్రాలకు ప్రభుత్వం ఎరువులు సరఫరా చేసినా రైతులకు విక్రయించలేని దుస్థితి నెలకొంది. బదిలీలు జరిగి నెల రోజులు దాటినా



సదరు ఉద్యోగుల లాగిన్ ఐడీలు మార్చకపోవడంతో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల విక్రయాలు నిలిచిపోయాయి. దీంతో ఎరువుల కోసం రైతులు ఆర్ఎస్కేలకు వచ్చి నిరాశతో వెనుతిరిగి వెళ్తున్నారు. పల్నాడు జిల్లాలోని కేంద్రాలకు 5,300 టన్నుల ఎరువులను సరఫరా చేశారు. ఇదే స్థాయిలో బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కూడా ఆర్ఎస్కేలకు ఎరువులను సరఫరా చేశారు. అయితే సాంకేతిక సమస్యల వల్ల రైతులకు ఎరువులు అందడంలేదు. వర్షాలు, కాల్వలకు నీటి విడుదలతో పంటల సాగు ఊపందుకుంది. ఎరువులు తక్షణావసరంగా ఉంది. ఈ పరిస్థితుల్లో ఎరువులు అందుబాటులో లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఆర్ఎస్కేలలో ఎరువులు విక్రయాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు ఎరువులను బ్లాక్ చేసి అధిక ధరకు విక్రయిస్తూ రైతులను దోచుకుంటున్నారు. అధికారుల అవగాహనా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగా తాము ఇబ్బందులు పడాల్సి వచ్చిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉద్యాన, వ్యవసాయ అసిస్టెంట్ల వేలిముద్రలను ఈ-పోస్‌లో అప్‌లోడ్ చేసి, లాగిన్ వసతిని కల్పించి ఎరువుల విక్రయాలు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆంధ్రకేసరి జీవితం ఆదర్శనీయం

ప్రకాశంపంతులు జయంతిలో కలెక్టర్ అరుణ్‌బాబు



నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్య మంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జీవితం ఆదర్శనీయమని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం ఆంధ్రకేసరి జయంతి నిర్వహించారు. ప్రకాశంపంతులు చిత్రపటానికి కలెక్టర్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికంలో అష్టకష్టాలు పడి ఉన్నత విద్యావంతుడిగా, ముఖ్య మంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు ఎదిగారన్నారు. సంపాదించిన దానిని ప్రజలకు పంచి చివరకు పేదరికంలో మరణించిన మహనీయుడన్నారు. సైమన్ గోబ్యాక్ నినాదంతో బ్రిటిష్ వారి కి ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి చర్యలు

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయా వర్గాల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. 15 అర్జీలు రాగా ఆయా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎరువుల అక్రమాలపై తనిఖీలు

- యూరియా పంపిణీపైనా పర్యవేక్షణ
- బృంద సభ్యులుగా తహసీల్దారు, ఎస్ఐ, ఏవో
- మండల స్థాయిలో నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

నరసరావుపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు, నిల్వలు బ్లాక్ నియంత్రణకు మండల స్థాయిలో తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తూ కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తనిఖీ బృందంలో తహసీల్దారు, ఎస్ఐ, మండల వ్యవసాయ అధికారి సభ్యులుగా వ్యవహరించనున్నారు. రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాల్ని కూడా ఈ బృందాలు పర్యవేక్షించనున్నాయి. ఎరువుల డీలర్ అవుట్‌లెట్లను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీల సమయంలో నిల్వల్లో తేడాలను పరిశీలించాలన్నారు. ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత డీలర్లు, పరిశ్రమలపై ఎఫ్‌సీవో 1985, ఈసీ చట్టం 1955 ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన రైతులకు అవసరాలకు తగ్గట్లు ఎరువులు, యూరియా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. రైతుల నుంచి అందే ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 33.18 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,87,101 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా 400, 11 గేట్లను 4.5 అడుగుల మేర, మరో ఒక గేటును మూడు అడుగుల మేర ఎత్తి 3,64,796 క్యూసెక్కులు, మొత్తం 3,81,796 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

పురపాలక సంఘం, బాపట్ల

ఆర్.ఓ.సి.నెం.898/2023/జి2 తేది.22.08.2025

ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 650, యం.ఏ & యు.డి. తేది. 27-10-1993 మాస్టర్ ప్లాను ప్రకారము, బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లను అభివృద్ధి చేయుటలో భాగంగా జి.బి.సి. రోడ్డు, రధం బజారు మరియు ఎ.జి. కాలేజీ రోడ్డులను విస్తరణ చేయడం జరిగింది. సదరు రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన యజమానుదారులకు TDR (Transferable Develpment Rights) బాండ్లు జారీ చేయు విషయమై పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారు మెమో నెం. 2250050/M2/2023, తేది. 30.10.2023 నందు Scrutiny కమిటీని ఏర్పాటు చేసియున్నారు. సదరు Scrutiny కమిటీ వారు Scrutiny చేసిన స్థల యజమానుదారుల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

S. No	Structure No	Name of the Building (or) Site Owner	Location of Site	Registered deed No	Extent of Land effected (Sq.Mts)	Door No	Survey No
1	5	Brundavanam Srinivsamurthy Acharyulu	Radham Bazar	6627/2010	11.84	10-3-14	501/1
2	71	Muppalaneni Srinivasarao	Ag College Road	2166/1993	40.32	12-3-11	484/1
3	55	Kollipara Srinivasarao	GBC Road	4899/2023	9.9	10-2-138/2	489/3
4	67	Thatavarthi Suresh	Ag College Road	184/1988	6.44	12-3-20	484/1
5	38	Thatavarthi Suresh	Radham Bazar	7213/2020	7.95	10-1-50	501/1
6	53	Itha Sriranganadham	Radham Bazar	75/1981	5.31	10-1-25	503/3
7	13	Boddupalli Narayana	GBC Road	5952/2012	36.43	15-4-12	510/3
8	19	Chamarthi Gopala Krishnamurthy	GBC Road	362/1997	43.18	16-2-5	479/1, 2
9	20	Komaravolu Seshu Kumar	Ag College Road	377/2001	43.46	12-2-12	466/5
10	24	Vegesana Narendra Varma	GBC Road	1006/2015	10.19	16-1-37	479/3, 479/4B

పై తెలిపిన వారు యొక్క డాక్యుమెంట్లను Scrutiny కమిటీ వారు Scrutiny చేసి TDR బాండ్లు మంజూరు చేయుటకుగాను ఆమోదము తెలిపియున్నారు. కావున పై తెలిపిన వారికి TDR బాండ్లు మంజూరు చేయు విషయములో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలోపు బాపట్ల పురపాలక సంఘ కార్యాలయమునకు దాఖలు చేయవలెనని తెలియజేయడమైనది.

సం/- కమీషనరు,
బాపట్ల పురపాలక సంఘం

టీటీడీని అప్రతిష్టపాలు చేయొద్దు: ఎమ్మెల్యే జూలకంటి



ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్,ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): టీటీడీని భ్రష్టుపట్టించింది వైసీపీయేనని.. దేవస్థానం పవిత్రతను దెబ్బతీయడానికి కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. శనివారం వెల్దుర్తిలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదు రోజుల నుంచి టీటీడీపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలకు అర్థం లేదన్నారు. అధికారంలో ఉండగా వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు కుటుంబ సమేతంగా సమర్పించని జగన్‌మోహనరెడ్డి, కరుణాకరరెడ్డి టీటీడీ పవిత్రత గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కరుణాకరరెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు కారు డ్రైవర్లు దర్శనం టిక్కెట్లు అమ్మేవారని ఆరోపించారు. ప్రొటోకాల్ తప్ప కొండపై ఎటువంటి సదుపాయాలు ఉపయోగించుకోని ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు అని పేర్కొన్నారు. ఆయన వల్ల తిరుమల ప్రతిష్ట మసకబారుతోందని ఆరోపణలు చేస్తున్న వైసీపీ త్వరలో తెరమరుగు కావడం ఖాయమన్నారు. తిరుమల కొండపై ఉన్నది నల్ల రాయి అని, దానిని పూజిస్తే ఏం వస్తుందని మాట్లాడిన నాస్తికుడైన కరుణాకరరెడ్డి స్వయంగా ఏనాడు తన చేతి వేళ్లతో బొట్టు పెట్టుకోలేదని మండిపడ్డారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు కృషి: ఎస్ఈ



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్ఈ విజయ్‌కుమార్

పిడుగురాళ్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మాచర్ల డివిజన్ పరిధితో పాటు జిల్లా వ్యాప్తంగా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తోందని విద్యుత్‌శాఖ జిల్లా ఎస్ఈ డాక్టర్ పత్తిపాటి విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం కొండమోడు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ వినియోగదారులకు త్వరితగతిన విద్యుత్ సరఫరా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ బిల్లుల వసూళ్లలో అలసత్వం వహించిన సిబ్బందిని వివరణ కోరారు. మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సూర్య ఘర్ పథకంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్‌శాఖ సిబ్బంది తమ పరిధిలో అందుబాటులో ఉండాల న్నారు. పిడుగురాళ్ల పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తితే ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబరు 62817 02413కు ఫోన్ చేయాలన్నారు. మాచర్ల డీఈ నూతలపాటి సింగయ్య, ఏడీఈ నాగసురేష్‌బాబు, ఏఈ సైదారావు పాల్గొన్నారు.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
A.S. No: 79 OF 2025

Datla Srinivasa Raja ....
......................Appellant/Plaintiff
Vs
Royyala Venugopal Rao ....
..................Respondent /Defendant

Notice is hereby given to Respondent Royyala Venugopal Rao, S/o Peda Subbaiah, aged 48 yrs, Occ: Police Constable (Sub-Jail Guard), R/o. Gurazala, Palnadu District. Whereas the Appellant/ Plaintiff above named has filed the First Appeal (A.S. No. 79 of 2025) seeking to set aside the Judgment and Decree passed in O.S. No. 110 of 2017 dated 09.02.2024 on the file of the Hon'ble Principal District Judge, Guntur,

whereas it has been shown to the satisfaction of this Hon'ble Court that it is not possible to serve you in the ordinary way; Now, therefore, notice is hereby given to you, the above-named Respondent/ Defendant, by way of publication on 05.08.2025 and directed to list the matter After 3 (three) weeks, directing you to appear before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati in A.S. No. 79 of 2025.

Take further notice that in default of your appearance on the said date, the said First Appeal will be heard and determined in your absence.

/ /By Court Order/ /
Raviteja Padiri, Advocate
Vijayawada, Ph: 99165 88871
Amaravathi Date: 23-8-2025

కూతురితో వచ్చి.. కృష్ణానదిలో దూకి తల్లి ఆత్మహత్య



అనేఖ్య



విజయభార్గవి మృతదేహం

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఏం కష్టమొచ్చిందో ఆ తల్లికి... కూతురిని ఒడ్డున కూర్చోబెట్టి కృష్ణా నదిలో దూకి తనువు చాలించింది. ఒంటరైన పాపని ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పేర్లు చెబుతుంది కానీ, ఇతర వివరాలు చెప్పలేకపోతోంది. ఈ విషాద ఘటన తాడేపల్లి పరిధిలోని సీతానగరం వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. పుష్కరఘాట్ల వద్ద ఓ తల్లి కూతురిని మధ్యాహ్నం 3 గంటల సమయంలో తీసుకువచ్చింది. కొద్దిసేపటికే కూతురిని మెట్ల మీద కూర్చోబెట్టి అకస్మాత్తుగా నదిలోకి దూకేసింది. స్థానికులు కాపాడేలోగా చనిపోయింది. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారిని విచారించగా తన పేరు అనేఖ్య అని, తల్లి పేరు విజయభార్గవి, తండ్రి పేరు నరేష్ అని చెబుతోంది. ఊరు తదితర వివరాలు చెప్పలేకపోతోందని పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తించినట్లయితే సీఐ 86888 31361, ఎస్ఐ 8143 8734 09 నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ సతీష్ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.35 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

OFFICE OF THE SUPERINTENDENT
GOVERNMENT GENERAL HOSPITAL GUNTUR

Rc.No.01/S1/Tenders-2025 Dated:23.08.2025

TENDER NOTIFICATION

Sealed Tenders are invited from the reputed manufactures / Distributers and retailers for supply of the following items for use in Government General Hospital, Guntur, for a period of 02 (two) years:

S.No	Description
I	Implants (Orthopedics, Plastic Surgery, Neurosurgery & Other Surgical Implants)

Date of Sale of Tender Application : 25.08.2025 Time 10:30 AM
Last Date of Sale of Tender Application : 07.09.2025 Time 05:00 PM
Last Date for submission of tender applications : 08.09.2025 Time 03:00 PM
Date of opening of Tender : 09.09.2025 Time 11:00 AM

Technical and Financial bids should be submitted in separate sealed covers. The Sealed tender will be opened in the presence of the Joint Collector / Chairman, District Purchase Committee, Guntur District, Guntur and the Tender Committee. Authorized Representatives of the Tenderer should attend the tender opening on 09.09.2025 at 11:00 AM at Joint Collector's Chamber, O/o Collectorate, Guntur.

The Tender form should be obtained from this Office in any working day from 10:30 AM to 05:00 PM on payment of Rs.5000-00, payable in cash at Hospital Stoppages Counter, Government General Hospital, Guntur.

The sealed Tenders along with Demand Draft towards E.M.D and other required documents to be submitted to this Office within the stipulated time.

This office is not responsible for any postal delay. The Superintendent, GGH Guntur is the final authority to accept or reject any tender without assigning any reason.

Sd/- **SUPERINTENDENT**
Govt.General Hospital, Guntur.

ముగిసిన జోనల్.. అమరావతి చాంపియన్‌షిప్

పెదకాకాని, గుంటూరు 23 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 20 నుంచి నిర్వహిస్తున్న అమరావతి చాంపియన్‌షిప్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి పది క్రీడాంశాల్లో అండర్-14 బాల బాలికల విభాగాల్లో ఈ పోటీలు జరిగాయన్నారు. ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నెల్లూరు, కృష్ణ, ప్రకాశం జిల్లాలకు చెందిన సుమారు 2,087 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. విజేతలు ఆదివారం నుంచి ఈ నెల 26వ తేదీ వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. వీరికి క్రీడా సామగ్రి, టీఏ మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి విజేతలు 29న జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదగా పతకాలు అందుకుంటారని పేర్కొన్నారు. 1.కబడ్డీ:నెల్లూరు బాలురు జట్టు, ఎన్టీఆర్ బాలికల జట్టు, 2.ఖోఖో: బాపట్ల బాలుర, నెల్లూరు బాలికల జట్లు, 3.బాస్కెట్‌బాల్: గుంటూరు బాలుర, పల్నాడు బాలికల జట్లు 4.హాకీ: బాపట్ల బాలుర, నెల్లూరు బాలికల జట్లు, 5.వాలీబాల్: గుంటూరు బాలుర, ఎన్టీఆర్ బాలికల జట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడనున్నట్లు వెల్లడించారు.

పెను సవాల్‌గా వైసీపీ వదిలి పోయిన చెత్త: చీఫ్ విప్ జీవీ



చీపురు చేత పట్టి ఊడుస్తున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వదిలిపోయిన చెత్త, వ్యర్థాలు ఇప్పటికీ సవాల్‌గా మిగలడం.. వారు చేసిన నష్టానికి, అరాచక, అడ్డగోలు పాలనకు నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. వినుకొండలో శనివారం స్వచ్ఛతా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ చెత్త పన్ను వేసింది కాక మొత్తం 87 లక్షల టన్నుల చెత్తను ఎక్కడికక్కడ కొండల్లా వదిలేసి పోయారన్నారు. అది చాలదన్నట్లు నిత్యం జగన్, వైసీపీ నేతలు, వారి అవినీతి పత్రిక, కొన్ని దారి తప్పిన సోషల్ మీడియా చానల్స్ మరింత చెత్త కుమ్మరిస్తూ శాంతిభద్రతల్ని చెడగొట్టాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఐదేళ్ల విషప్రచారం, అసత్యాలను ప్రచారం చేసినందుకు ప్రజలు బుద్ధి చెప్పారని, అయినా వారిలో మార్పు రాలేదన్నారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన 87 లక్షల టన్నుల వ్యర్థాల్లో 80 శాతానికి పైగా ఇప్పటికే ఎత్తివేయించారని చెప్పారు. మరో నాలుగైదు నెలల్లో పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో చెత్త నుంచి సంపద సృష్టించే వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్లు పెడుతున్నామన్న జీవీ భవిష్యత్ లో మండల కేంద్రాల్లోనూ వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.

ఇచ్చేదే కొసరు.. ఆపై కోతలా?

(3వ పేజీ తరువాయి)

నిర్ణయాలు తీసుకోవడం విచిత్రం. ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఐదు నిమిషాలు ఆలస్యంగా హాజరు వేసినా ఆ రోజు ఆబ్‌సెంట్‌గా చూపిస్తున్నదని పలువురు వాపోతున్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా జూనియర్ కళాశాలలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఆయా కళాశాలలకు ఎక్కువమంది లెక్చరర్లు సుమారు 80 కిలోమీటర్ల ప్రయాణించి విధులకు హాజరౌతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎఫ్ఆర్ఎస్ వల్ల వచ్చే జీతంలో కోతలు ఎక్కువగా ఉంటాయి. సెల్‌సిగ్నల్ లేకపోయినా.. యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినా ఉద్యోగికే నష్టం జరుగుతుంది. ఇస్తుందే తక్కువ జీతం.. అందులో కోతలు అంటే ఎలా అని పలువురు లెక్చరర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న 230 మంది కాంట్రాక్టు లెక్చరర్లలో ఎక్కువ మంది క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత క్రమబద్ధీకరణ ప్రక్రియకు బ్రేక్‌తో 14 నెలలుగా అసంతృప్తితో ఉద్యోగం చేస్తున్నారు. క్రమబద్ధీకరణ విషయాన్ని పట్టించుకోకుండా అధికారులు ఎఫ్ఆర్ఎస్‌కు జీతాలు లింకు పెట్టేందుకు ప్రయత్నం చేయడంపై అసంతృప్తి, ఆందోళన వెల్లువెత్తుతోంది.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీ


దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

కారంపూడి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని ఎరువుల దుకాణాల్లో శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర్లునాయక్, ఏవో పోట్ల నరసింహారావు, ఎస్ఐ వాసు తనిఖీలు జరిపారు. నిల్వలు, ధరలను పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను అందించాలన్నారు.

కృష్ణానదిలో చేపలు పట్టవద్దు..

దాచేపల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి విడుదలైన వరదనీరు ఉధృతంగా ప్రవహించటంతో పల్లెకార్లు నదిలో చేపలు పట్టడానికి అనుమతిలేదని అధికారులు తెలిపారు. శనివారం దాచేపల్లి మండలం రామాపురం వద్ద కృష్ణానది ఏటి ఒడ్డును ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ పరిస్థితుల్లో అధికారులు పలు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు.

హెచ్ఐవీపై అవగాహన

మాచవరం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పల్నాడు జిల్లా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం మాచవరం విజేత జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో లింకు వర్కర్స్ స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ ఎం విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో వంద గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడుగురాళ్ళ మండల లింకు వర్కర్ దీనకుమారి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్లో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణపై, మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవీలత, ల్యాబ్ అసిస్టెంట్ సుభానీ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామికి విశేష పూజలు

నకరికల్లు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కుంకలగుంటలో ఉన్న భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం భక్తులు విశేషపూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వామికి విశేషాభిషేకాలు చేశారు. సామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

9మందికి రూ.90వేల జరిమానా

రాజుపాలెం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా విధిస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ తెలిపారు. ఈ క్రమంలో 9మంది మద్యం సేవించి వాహనం నడిపిన వారిని శనివారం కోర్టుకు తీసుకుపోతే జడ్జి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

చెట్లకొమ్మలు నరికి తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

ముప్పాళ్ళ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని దమ్మాలపాడు అడ్డరోడ్డు నుండి బొల్లవరం వెళ్ళే రోడ్డు వెంబడి ఉన్న భారీ చెట్లకొమ్మలను అక్రమంగా నరికి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా ఆర్ అండ్ బీ అధికారులు శనివారం అడ్డుకున్నారు. ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సత్తెనపల్లిలోని ఆర్అండ్‌బీ కార్యాలయానికి తరలించామని ఏఈ జగదీష్ తెలిపారు.

సుబ్బారావుకు టీడీపీ నాయకుల నివాళి

క్రోసూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): నాగవరం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షుడు పసుపులేటి సుబ్బారావు (65) మృతికి టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా నాయకులు కంచేటి సాయిబాబు, మండల నాయకులు మొగల్‌జాన్, ఏపూరి నాగేశ్వరరావు, వల్లాల సుభాషిణి, బండారు రాము, వెంకటేశ్వరరావు, జాన్‌సైదా, శ్రీనివాసరావు సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

క్రోసూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంతో పర్యావరణం పరిరక్షించబడుతుందని క్రోసూరు ఎంఈవో జీ కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఊటుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్నేహ హస్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటయ్య, హెచ్ఎం సాతులూరి రాఘవ, క్లస్టర్ చైర్మన్ యోగేశ్వరరావు, హుస్సేన్, పయాజ్ తదితరులు పాల్గొన్నారు.

సురవరం మృతికి సీపీఎం సంతాపం

అమరావతి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సీపీఐ సీనియర్ నాయకుడు సురవరం సుధాకరరెడ్డి మృతికి మండల కార్యదర్శి బీ సూరిబాబు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సయ్యద్ మోహిద్దీన్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరాజు, రాజకుమార్ తదితరులు ఉన్నారు.

నేడు బెల్లంకొండలో వైద్య శిబిరం

బెల్లంకొండ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ జడ్పీ పాఠశాలలో నరసరావుపేట శేషాద్రి క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్టు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం పేర్కొన్నారు. ఈ శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఇళ్లపై 11కేవీ విద్యుత్ లైన్ తొలగింపు

గురజాలటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నివాసగృహాలపై 11కేవీ విద్యుత్ లైన్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారులు శనివారం తొలగించారు. గత 30 ఏళ్లుగా ఎన్నోమార్లు, అధికారులు, నేతలకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. మాచర్ల రోడ్డు పెద్ద కాలువ నుంచి ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్ మీదుగా ముక్కంటేశ్వరస్వామి దేవస్థానం వరకు నివాసగృహాలపై నుంచి ఈ విద్యుత్ లైను వెళ్తుంది.

ఆర్డీవో మురళీకృష్ణకు సన్మానం

గురజాలటౌన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యవేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన గురజాల ఆర్డీవో మురళీకృష్ణను శనివారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఏవో సుజాత, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరేపల్లి రాజశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూరియాను అక్రమంగా విక్రయిస్తే చర్యలు

రెంటచింతల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేసిన యూరియాను అక్రమంగా విక్రయించినా, ఇతర అవసరాలకు మళ్లించినా చర్యలు తీసుకుంటామని ఏవో లక్ష్మారెడ్డి హెచ్చరించారు. రైతుల డిమాండ్ మేరకు రైతుసేవాకేంద్రాల ద్వారా అందచేస్తామన్నారు.

300 మందికి అన్నప్రసాదం పంపిణీ

కారంపూడి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం 300 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. వేముల లింగయ్య, పద్మ దంపతులు, కళ్యాణ్, సుధీర్, స్రవంతి, లక్ష్మీపురానికి చెందిన మారం వెంకటకోటేశ్వరరావు, సీత దంపతులు సహకారం అందించారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట

● స్త్రీశక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కన్నా


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం నిర్వహించిన స్త్రీశక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా స్వావలంబనను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ - 6 పథకాలను రూపొందించి అమలుచేస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజువారి కూలీలు, చిరుద్యోగులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొనే వారికి ఆర్థికభారం తగ్గుతుందన్నారు. 90శాతం ఎన్నికల హామీలు అమలు చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన సాగించిందన్నారు. వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతుందన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. భవిష్యత్ తరాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో మహిళల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు కొమ్మాలపాటి రూ.6,50,80,000 స్త్రీ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మహిళలు సూపర్-6 సూపర్ హిట్ ప్లకార్డులు చేతబూని నినాదాలు చేశారు. కార్యక్రమంలో దరువూరి నాగేశ్వరరావు, ఎలినేడి రామస్వామి, మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి, నాగోతు శౌరయ్య, మక్కపాటి రామచంద్రరరావు, కోమటినేని శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, తోట అంబిక, ఆళ్ళ సాంబయ్య, పేరం హరిబాబు, కొనికినేని సత్యనారాయణ, యర్రా వెంకటేశ్వరరావు, గొర్రెపాటి సుశీల, కట్టా సుధీర్, పూజల వెంకటకోటయ్య, బలిజేపల్లి సురేష్, బత్తుల నాగేశ్వరరావు, తవిటి భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

● స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో వక్తలు


దాచేపల్లి: ఆదర్శ పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, కూటమి నేతలు


రాజుపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, కూటమి నాయకులు


నకరికల్లు: చీమలమర్రి ర్యాలీలో పీఎస్ మమత, ఏవో దేవదాసు

దాచేపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి):స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా దాచేపల్లి ఆదర్శ పాఠశాలలో పిచ్చిమొక్కలు తొలగించారు. శనివారం దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ జీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రవికుమార్, కూటమి నేతలు పాఠశాల ఆవరణలోని పిచ్చికంప తొలగింపు చేపట్టారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్థలాలను శుభ్రం చేసుకోవాలని, పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. తొలుత విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కూటమి నేతలు బెల్లంకొండ బద్రి, నర్ర పుల్లయ్య, పగడాల భాస్కరరావు, సొసైటీ నారాయణ, వేముల కృష్ణ, అచ్చారావు, షేక్ అహమద, శ్రీరాములు, రవి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పిడుగురాళ్ల, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మన ఇల్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుంటేనే మనందరం ఆరోగ్యంగా వుంటామని ఇన్‌చార్జ్ ఎంపీడీవో దయాసాగర్ అన్నారు. శనివారం గ్రామాలలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. మన ఊరు-మన శుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల పీఎస్‌లు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నివారణ

నకరికల్లు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని ఏవో కే దేవదాసు అన్నారు. మండలంలోని చీమలమర్రిలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు పంచాయతీ కార్యదర్శి మమత తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. నీటినిల్వలు లేకుండా చూసుకుంటే దోమలు ప్రబలవని, వ్యాధులు రాకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ర్యాలీలో గ్రామ సచివాలయ ఉద్యోగు లు, వీవోఏలు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలి

రాజుపాలెం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): తాగునీటి వనరులలో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని ఎంపీడీవో జీవీ సత్యానారాయణ చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాల పరిశుభ్రత, నీటి నాణ్యత పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చెరువులు, కాల్వలు, డ్రైన్లలో పరిశుభ్రత పాటించాలన్నారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా తొలగించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలతో కలిసి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరోజా, ఈవోపీఆర్డీ పగడాల ముక్కంటి, ఎంఈవో నరసింహరావు, పీఎస్‌లు, కూటమి నేతలు ఉన్నారు.

● బెల్లంకొండ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వాహణలో భాగంగా స్థానిక బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మన పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని ప్రిన్సిపాల్ ఆదెయ్య పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రం చేసుకుంటూ దోమలు పెరుగుదల అరికట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో, బెల్లంకొండ మెయిన్ రోడ్డు ప్రాంతంలో మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జే లక్ష్మీసులోచన, ఉపాధ్యాయులు వై రమేష్‌బాబు, సాంబశివరావు, బాలునాయక్, సత్యప్రభ, అరుణ పాల్గొన్నారు.

● కారంపూడి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. నరమాలపాడులో జరిగిన కార్యక్రమలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, మలేరియా జ్వరాలు, అతిసారం వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మల్లయ్య, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, మలేరియా సూపర్‌వైజర్ లాలునాయక్, పీఎస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రోసూరు మార్కెట్ యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకారం


బెల్లంకొండ: మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

క్రోసూరు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): క్రోసూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. యార్డు చైర్మన్‌గా అమరావతికి చెందిన షేక్ జెరీనా జానీ, మరో 13మంది పాలకవర్గ సభ్యులు, నలుగురు ఎక్స్‌అఫీషియో సభ్యులు ప్రమా ణ స్వీకారం చేస్తారన్నారు.

ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి రావాలి

బెల్లంకొండ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): క్రోసూరు మార్కెట్‌యార్డులో ఆదివారం జరిగే యార్డు చైర్మన్ ప్రమాణస్వీకారానికి మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ గా తరలిరావాలనని మండల పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్కల వెంకటరామిరెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగమణిబాయి, ఓర్సు ఆనంద్, హుస్సేన్, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

● అచ్చంపేట, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): నేడు క్రోసూరు మార్కెట్‌యార్డు ప్రమాణ స్వీకారాన్ని అచ్చంపేట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం కోరారు. శనివారం అచ్చంపేటలోని ట్రావెలర్స్ బంగ్లాలో టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో బాపిరాజు, కోటయ్య, పాపిరెడ్డి, సాంబశివుడు, శ్రీను, అంజనేయులు, కాసుల, బాలునాయక్, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

చవితికి డీజేలకు అనుమతి లేదు

● డీఎస్పీ జగదీష్



గురజాలటౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగకు డీజేలకు అనుమతి లేదని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన వారు ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి పొందాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వినాయక చవితిపై సమీక్ష

గురజాలటౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శివన్నారాయణ ఆధ్వర్యాన పోలీసు, విద్యుత్ శాఖలతోపాటు మండపాలు ఏర్పాటు చేయనున్న వారితో సమీక్ష నిర్వహించారు. విగ్రహాలు ఏర్పాటుచేసే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల కింద విగ్రహాలు ఏర్పాటు చేయవద్దన్నారు. సమావేశలో మున్సిపల్ చైర్మన్ బడేజాని, ఎస్ఐ వినోద్‌కుమార్, ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

నాలా చట్టం రద్దుపై హర్షం

అమరావతి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలా చట్టం ముసాయిదా బిల్లును మంత్రి మండలి ఆమోదించడంపై మండలంలోని లేమల్లెలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మళ్లించే విధానంలో 4శాతం అదనపు ట్యాక్స్ విధించి ఆ నగదును స్థానిక సంస్థల బలోపేతానికి కేటాయించాలన్న నిర్ణయం హర్షణీయమని సర్పంచ్ ఉగ్గం పున్నమ్మ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బండెల రమేష్ పాల్గొన్నారు.


చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్ ఉగ్గం పున్నమ్మ

వర్షాలకు పాడైన పొలాల రోడ్లు


శ్రీ రుక్మిణీపురం గ్రామంలో పాడై పోయిన రోడ్డు

మాచవరం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీవర్షాలకు మండలంలోని శ్రీరుక్మిణీపురంలో పొలాలకు వెళ్ళే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వరద ప్రవాహానికి రోడ్లు కొట్టుకుపోయాయి. పొలాలకు వెళ్ళే పరిస్థితి లేదు. పొలం పనులు ముమ్మరంగా ఉండటంతో ఈ మార్గాల్లో వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోట్లతో రోడ్ల నిర్మాణం.. దమ్ము చక్రాలతో ఛిద్రం


నకరికల్లులో సర్వీస్ రోడ్డులో వెళుతున్న దమ్ము ట్రాక్టర్

నకరికల్లు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): రూ.కోట్లు వెచ్చించి ప్రభుత్వం రోడ్ల నిర్మాణం చేపడుతోంది. దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు నకరికల్లు సర్వీస్ రోడ్డులోను, అద్దంకి - నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపైన, వివిధ గ్రామాల్లోను, సీసీ రోడ్ల పైన, గ్రామాలకు వెళ్ళే తారురోడ్ల పైన నడుస్తున్నాయి. ఇదే కొనసాగితే ఈ ఖరీఫ్, రానున్న రబీ సీజన్‌కు మండలంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారే అవకాశం ఉంది. అధికారులు దమ్ము ట్రాక్టర్లను రోడ్ల పైకి ఎక్కకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

రాజుపాలెం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో సత్యానారాయణ పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పగడాల ముక్కంటి, పులిబండ్ల సాంబశివరావు, జెట్టి కోటేశ్వరరావు, జలపాటి సోమయ్య, వాసా నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

● దుర్గి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో శివ ప్రసాద్, రాజు పాల్గొన్నారు.


రాజుపాలెం: ప్రకాశంపంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

ఉపాధి పథకం నిధుల విడుదలపై హర్షం

● ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులు విడుదల చేయటంపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. గుంటూరులోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రవీణ్ పార్టీ నేతలు, సర్పంచ్‌లు, ఉపాధి పథకం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ 2014-19 వరకు ఆగిపోయిన ఉపాధి పథకం బిల్లుల్లో రూ.171కోట్లు విడుదల చేయటం సంతోషంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అభివృద్ధి పనులు చేసినవారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కోర్టు ద్వారా రూ 2600 కోట్లు కూటమి ప్రభుత్వం ఇప్పించిందన్నారు. రూ.400కోట్లు పెండింగ్‌లో ఉన్నా కూటమి ప్రభుత్వం రూ.176కోట్లు విడుదల చేసిందన్నారు. బిల్లులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్, మంత్రి లోకేశ్, కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్‌లకు ఎమ్మెల్యే ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు


ప్రసంగిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు

రెంటచింతల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చిన్ననాటి నుంచే వివిధ రకాల చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గురజాల సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు కోరారు. శనివారం రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకులంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ చట్టంపై న్యాయపరమైన అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ చలమరాజు, సీనియర్ న్యాయవాది కె.ప్రభుదాస్, జానీబాషా, జ్ఞానసుందరి, ఝాన్సీ ప్రిన్సిపాల్ ఎస్.మోహన్, ఎస్ఐ సీహెచ్ నాగార్జున, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు


విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్

విజయపురిసౌత్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం ఏడోమైలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యాన మానవ హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సులో న్యాయవాది వరప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారులు నూరుల్లా బేగ్, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గృహాలకు, నివాసస్థలాలకు శాశ్వత యాజమాన్య హక్కు పత్రాలు

● సత్తెనపల్లి డీఎల్‌డీవో వై రాజగోపాల్‌రెడ్డి


స్వమిత్వ సర్వేమ్యాప్‌ను పరిశీలిస్తున్న సత్తెనపల్లి డీఎల్‌డీవో వై రాజగోపాల్‌రెడ్డి

నకరికల్లు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండే గృహాల యజమానులకు నివాస స్థలాలకు శాశ్వత యాజమాన్యహక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేస్తున్నట్టు సత్తెనపల్లి డీఎల్‌డీవో వై రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నకరికల్లు గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వామిత్వ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. స్వామిత్వ సర్వే బృందానికి రాజగోపాల్‌రెడ్డి సూచనలు చేశారు. నిర్ణీత సమయంలో స్వామిత్వ సర్వే పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేవీ శివ ప్రసాదు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అందుబాటులో 40 టన్నుల యూరియా

● లాగిన్ కేటాయించకపోవటంతో నిలిచిన పంపిణీ

నకరికల్లు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలానికి ప్రభుత్వం 40 టన్నుల యూరియాను మొదటి విడతగా విడుదల చేసింది. రైతు సేవా కేంద్రాలకు యూరియా చేరింది. కాగా ఇటీవల సచివాలయాల ఉద్యోగుల బదిలీల్లో భాగంగా వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు బదిలీ అయ్యారు. వారి స్థానంలో కొత్తగా ఉద్యోగులు చేరారు. వారికి లాగిన్ కేటాయించటంలో జిల్లా అధికారులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో యూరియా అందుబాటులో ఉన్నా రైతులకు పంపిణీ చేసే అవకాశం లేకుండాపోయింది. బదిలీలు జరిగి నెలకు పైగా గడిచినా లాగిన్ కేటాయించటంలో అధికారులు చర్యలు తీసుకోలేదు. జిల్లా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

నవధాన్య సేద్యం భూమాతకు నైవేద్యం

కారంపూడి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నవధాన్య సేద్యం భూమాతకు నైవేద్యమని ఏవో పోట్ల నరసింహారావు అన్నారు. మండలంలోని పెదకొదమగుండ్లలో కందుల రమేష్ పొలంను జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు సైదయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పంటకోత ప్రయోగం నిర్వహించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, నాగమణి, నాగజ్యోతి, రైతులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్వో, నజీనా బేగం

ప్రకృతి నచ్చేలా పండగను జరుపుకుందాం

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు(తూర్పు), ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పర్యావరణ హితంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన 'సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో.. పర్యావరణ అనుకూల వినాయక చవితి జరుపుకుందాం' పోస్టర్లను శనివారం కలెక్టరేట్‌లో ఆమె ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ రంగులు, రసాయనాలు, థర్మకోల్ వంటి వినియోగంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ హిత మార్గాలను అనుసరించాలన్నారు. ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలనే పూజించాలని కోరారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలీ, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

దళారే.. ధర నిర్ణేత

- నిమ్మ మార్కెట్‌లో రైతుకు గిట్టుబాటు ప్రశ్నార్థకం
- ప్రత్యామ్నాయం చూసుకుంటున్న కర్షకులు
- తగ్గిపోతున్న నిమ్మ సాగు విస్తీర్ణం



తెనాలి క్రైం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): తెనాలి నిమ్మకాయల మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ ఓడల మర్రిలా వేళ్లానుకుంది. దళారులు చెప్పిన ధరకే రైతు పంట అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. తెనాలి, చుండూరు, దుగ్గిరాల మండలాల పరిధిలో రెండు వేల మంది నిమ్మరైతులున్నారు. గతంలో పది వేల ఎకరాల మేర నిమ్మ తోటలు సాగు చేసేవారు. ప్రస్తుతం 6 నుంచి 8 వేల ఎకరాలకే నిమ్మసాగు పరిమితం అయింది. ఇక్కడి నిమ్మకాయలు దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి. నిమ్మ పంటకి అనుకూలమైన సాగు భూములు ఈ ప్రాంతంలో ఉండడంతో కాయ నాణ్యత, రసం దిగుబడి అధికంగా ఉంటుంది. రాష్ట్రంలో ఏలూరు, గూడూరు, పొదలకూరు, తెనాలి, రాజమండ్రి ప్రధాన నిమ్మ మార్కెట్‌లు. తెనాలి మార్కెట్‌లో రైతుకు మిగిలిన మార్కెట్‌లలో ఏ ధర పలుకుతుందో అన్న సమాచారం కూడా దళారులు, వ్యాపారులు, అధికారులు తెలియనివ్వడం లేదు. దీనితో ఇక్కడ దళారే పంట ధర నిర్ణేత. ఇక్కడ మార్కెట్‌లో కమీషన్, తూకం, తరుగుదలలో కూడా రైతు కళ్ల ముందే మోసం జరుగుతుంది. దీనిపై రైతు మాట్లాడలేని పరిస్థితి. కాయ పండించి తోటల నుంచి మార్కెట్‌కు తీసుకు రావడమే.. గిట్టుబాటు ధర రైతు చేతుల్లో ఉండదు. గిట్టుబాటు కావడం లేదని పచ్చికాయను తిరిగి రైతు ఇంటికి తీసుకు వెళ్లలేని పరిస్థితి. నిమ్మతోట ఏడాదిలో రెండుమూడు కాపులు ఇస్తుంది. అందులో ఏదో ఒక సారి మాత్రమే రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది. పెరిగిన పెట్టుబడులు, అధిక కూలి కారణంగా ఒక్కోసారి తోటల్లోనే కాయలు కోయకుండా వదిలేస్తున్న పరిస్థితులు ఇటీవల అనేక సార్లు రైతులు ఎదుర్కొన్నారు. రైతులు నష్టాలు భరించలేక తోటలు తొలగించి ఇతర పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. దళారీ వ్యవస్థకు చెక్ పెట్టి.. తెనాలి ప్రాంతంలోనే నిమ్మకాయ ఉప ఉత్పత్తుల పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలని సంగం జాగర్లమూడికి చెందిన రైతు నాయకుడు కె.రమేష్‌బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో స్థానికంగా తోటల విస్తీర్ణం పెరగడమే కాక రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు.



తెనాలి మార్కెట్ యార్డు

క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించిన జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు



జస్టిస్ బీ కృష్ణ మోహన్, వసంతలక్ష్మీ దంపతులకు పండితాశీర్వాదం

పాలకొల్లు అర్బన్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీర రామలింగేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ.కృష్ణ మోహన్, వసంతలక్ష్మి దంపతులు శనివారం దర్శించుకున్నారు. జస్టిస్ కృష్ణమోహన్ దంపతులకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి దంపతులకు అర్చక స్వాములు వేదాశీర్వచనం గావించారు. వారికి స్వామివారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని అందజేశారు.

ద్వారకా తిరుమల శ్రీవారి సేవలో జస్టిస్ సుజాత



జస్టిస్ సుజాతకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఈవో మూర్తి

ద్వారకాతిరుమల, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వడ్డిబోయన సుజాత శనివారం సందర్శించారు. ఆలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆమెకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బంగారు వాకిలి నుంచి లోనికి వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎన్‌వీ సత్యనారాయణమూర్తి స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.



రీజనల్ డైరెక్టర్ హరికృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రజాక్ తదితరులు


సీనియార్టీ జాబితా తయారు చేయాలి

● మునిసిపల్ ఆర్డీకి సచివాలయ ఉద్యోగుల విజ్ఞప్తి

గుంటూరు సిటీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు జోనల్ పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సీనియారిటీ జాబితా వెంటనే తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ విజ్ఞప్తి చేశారు. శనివారం గుంటూరు పట్టణంలోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ రీజినల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితాను జూలై 31వ తేదీలోపు రూపొందించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అనేక చోట్ల జాబితాను రూపొందించలేదని ఆరోపించారు. త్వరితగ తిన పారదర్శకంగా సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, వార్డు సచివాలయ ఉద్యోగులకు అందజేయా లని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల నేతల విజ్ఞప్తిపై రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ స్పందిస్తూ పది రోజుల్లోపు గుంటూరు రీజియన్ (ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలు) పరిధిలోని జాబితాను రూపొందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని, తుది సీనియార్టీ జాబితాను మునిసిపల్ డైరెక్టర్ కార్యాలయానికి, ఉద్యోగులకు అందిస్తామని వెల్లడించినట్లు సమాచారం. సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్థా మధు, నాయకులు అంకారావు, సందీప్ పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద

◆ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. శనివారం శ్రీశైలం నుంచి 4,09,193 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 584.50 అడుగులు ఉంది. ఇది 295.99 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,019, ఎడమ కాలువ ద్వారా 7,518, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,232, 26 క్రస్ట్‌గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3,60,724 ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో 4,09,193 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.


పులిచింతలకు 4,01,905 క్యూసెక్కులు



18 క్రస్ట్ గేట్లద్వారా విడుదలవుతున్న నీరు

రెంటచింతల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న పులిచింతలకు 4,01,905 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. 20 గేట్లకు గాను 13 రేడియల్ క్రస్ట్ గేట్లను 4.5 మీటర్లు, 5 గేట్లను 4 మీటర్ల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ఎగువన సాగర్ నుంచి 3,90,849 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 73.94 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.450 టీఎంసీలకు సమానమన్నారు.విద్యుదుత్పత్తి నిలిపి వేశామన్నారు.

మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి క్రమేపీ తగ్గుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి 3,92 715 క్యూసెక్కుల వరదనీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్లు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 3,75,125 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 10,0 82, పశ్చిమ డెల్టాకు 7,508 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేసినట్టు జేఈ తెలిపారు. వరద ఉధృతి తగ్గుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు జేఈ తెలిపారు.

అప్పుల భారం.. సర్పంచ్, ఉప సర్పంచ్ ఆత్మహత్య

● చిన్నలింగాయపాలెంలో విషాద ఛాయలు



గురిందపల్లి యోహాను (ఫైల్)



గిరిబాబు (ఫైల్)

కాకుమాను, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్నలింగాయపాలెంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎస్ఐ పృధ్వీ ఏకనాథ్ వివరాల ప్రకారం.. 2021లో సర్పంచ్‌గా గురిందపల్లి యోహాను(43) గెలుపొందారు. ఉప సర్పంచ్‌గా నీహెచ్ గిరిబాబు ఎన్నికయ్యారు. సర్పంచ్ యోహాను 8 ఎకరాల కౌలు పొలంలో వరి సాగు చేస్తూ రూ.5 లక్షల వరకు అప్పు చేశారు. అప్పు తీర్చే మార్గం లేక గత గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతనిని చికిత్స నిమిత్తం పొన్నూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్య సేవలు అందించినప్పటికి ఫలితం లేకపోయింది. భార్య మార్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఉప సర్పంచ్ నీహెచ్ గిరిబాబు కూడా వ్యవసాయం కోసం అధిక మొత్తంలో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక అదే రోజు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. పొన్నూరులోని అదే ఆసుపత్రికి అతనిని తరలించారు. అక్కడ నుంచి గుంటూరులోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. శవ పంచనామా అనంతరం మృతదేహాలను శనివారం గ్రామానికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఇద్దరి మృతదేహాలను సందర్శించి, నివాళులర్పించారు. యోహాను, గిరిబాబుల మృతి పార్టీకి తీరనిలోటు అని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య

❖ నమ్మకంగా తీసుకువెళ్లి చంపిన ప్రియుడు

బొల్లాపల్లి, గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : వివాహేత సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో ప్రియుడు, ప్రియురాలు కలిసి భర్తనే హతమార్చిన ఘటన నల్లపా డు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిం ది. గోరంట్లకు చెందిన మున్నంగి ప్రదీప్‌ను గోరంట్ల మేరీప్రియ నగర్‌కు చెందిన యాదాల సాంబశివరావు గొంతు నులిమి హత్య చేశాడు. నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసులో మిస్టరీని పోలీసు లు ఛేదించారు. పోలీసుల కథనం మేరకు.. యాదాల సాంబ శివరావుకు గోరంట్లకు చెందిన మున్నంగి మరియమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. మరియమ్మ భర్త బేల్దారి ప్రదీప్ మద్యానికి బానిసై ఆమెను ఇబ్బంది పెడుతున్నాడు. అలాగే తన వివాహేత సంబంధానికి భర్త అడ్డుగా ఉండడంతో ఎలాగైనా అడ్డు తొలగించు కోవాలని మరియమ్మ భావించింది. ప్రియుడు యాదాల సాంబశివరావు ఈ నెల 20న ప్రదీప్‌కు ఫోన్ చేసి తమ స్వగ్రామం వెనిగ ళ్లలో ఇంటికి రేకులు వేయాలం టూ కోరాడు. ప్రదీప్‌ను సాంబ శివరావు ఆటోలో ఎక్కించుకొని చిలకలూరిపేట మీదుగా వినుకొండ వైపు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రదీప్‌కు మద్యం తాగించి, వెల్ల టూరు వెళ్లే రోడ్డులో నెహ్రూ సాగర్ తండా వైపు వెళ్లే మట్టి రోడ్డులోకి తీసుకెళ్లాడు. ఆటోలో ఉన్న పాత లుంగీతో.. ప్రదీప్ మెడకు ఉరి బిగించి హత్య చేశాడు. మృతదేహాన్ని అక్కడే రోడ్డు పక్కన వదిలి పరారయ్యాడు. అక్కడ నుంచి వస్తూ మరియమ్మకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. కానీ, ప్రదీప్ హత్య విషయం పోలీసులకు తెలిసి ఉంటుందని భావించిన నిందితుడు భయంతో.. నేరుగా గోరంట్ల వీఆర్వో సెబాస్టియన్‌ను కలసి అసలు విషయం చెప్పాడు. వీఆర్వో ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సాంబశివరావు, మరియమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



ప్రదీప్ కుమార్ మృతదేహం



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ

రైళ్లకు క్విక్ వాటరింగ్ ఎప్పుడు?

● 200 - 250 కిలోమీటర్లకు ఒక వాటరింగ్ స్టేషన్ ఉండాల్సిందే

● గుంటూరు-సికింద్రాబాద్, తిరుపతి-గుంటూరు సెక్షన్లలో ఏవని కాగ్ ప్రశ్న

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రైల్వే బోర్డు ఉత్తర్వుల ప్రకారం 200 నుంచి 250 కిలోమీటర్ల దూరంలో రైళ్లకు తప్పనిసరిగా వాటరింగ్ స్టేషన్ ఉండాలన్న నిబంధన గుంటూరు రైల్వే డివిజన్‌లో అమలు కావడం లేదు. సికింద్రాబాద్‌లో రైలు బయలుదేరితే గుంటూరుకు వచ్చేంత వరకు మార్గ మధ్యలో వాటరింగ్ సదుపాయం లేదు. అయితే అప్పటికే రైళ్లు 281 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ కారణంగా రైళ్లలో నీళ్లు అయిపోయి టాయ్‌లెట్స్‌కు వెళ్లడానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతి - గుంటూరు సెక్షన్‌లోనూ ఇదే పరిస్థితి. మధ్యలో గూడూరులో వాటరింగ్ సదుపాయం ఉన్నా.. అక్కడి నుంచి బయలుదేరే రైళ్లలో మాత్రమే నింపుతున్నారు. దీంతో దాదాపుగా 380 కిలోమీటర్ల దూరం ప్రయాణించేంత వరకు నీటి సదుపాయం ఉండటం లేదు. ఈ రెండు విషయాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో ప్రస్తావించింది.

ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు..

కాగ్ దేశ వ్యాప్తంగా రైళ్లలో క్విక్ వాటరింగ్‌పై ఇటీవలే అధ్యయనం చేసింది. ఈ నెల 20న తన నివేదికని కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. అందులో సికింద్రాబాద్ - గుంటూరు, తిరుపతి - గుంటూరు సెక్షన్లను ప్రత్యేకించి ప్రస్తావించింది. రైలు బోగీలలో నీటి సదుపాయం అనేది తప్పనిసరి. అయితే ఇటీవల కాలంలో రైళ్లలో నీరు అందుబాటులో ఉండడం లేదని తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయి. నీరు నింపకుండా ఏ ఒక్క ట్రైన్‌ని నడపడానికి వీల్లేదని రైల్వేబోర్డు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యేక రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా ప్రయాణిస్తుంటాయి. వాటిల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో తప్పనిసరిగా 200 - 250 కిలోమీటర్ల దూరానికి నీటిని బోగీలపైన ఉండే ట్యాంకుల్లోకి నింపాల్సిందే.

ప్రతిపాదనలు వెళ్లినా..

నడికుడి రైల్వేస్టేషన్‌లో క్విక్ వాటరింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదనలు వెళ్లినా.. ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ స్టేషన్‌కు కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే కృష్ణా నది ఉంది. ఏడాది పొడవునా నీటి సదుపాయం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అయినప్పటికీ రూ.10 కోట్లు ఖర్చు చేసి క్విక్ వాటరింగ్ సదుపాయాన్ని రైల్వే శాఖ కల్పించలేకపోతోంది. అలానే ఇటీవలే రైలు సర్వీసులకు తెరిచిన రొంపిచర్ల, నెమలిపురి మార్గంలోనూ వాటరింగ్ సదుపాయం ఎక్కడా లేదు. సికింద్రాబాద్‌లో రైలు బయలుదేరితే దిగువమెట్ట వెళ్లేంత వరకు నీటిని నింపే అవకాశం లేదు. దీని వల్ల కూడా ఆ మార్గంలో రైళ్లను నడపడానికి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతిలో బయలుదేరితే గుంటూరు వరకు వాటరింగ్ స్టేషన్ లేదు. మార్గమధ్యలో గూడూరులో సదుపాయం ఉన్నప్పటికీ జోన్ అనుమతి ఇవ్వడం లేదు. అలానే సాయంత్రం వేళ గుంటూరు నుంచి కాచీగూడకు బయలుదేరే రైలుకు కూడా మార్గమధ్యలో దిగువమెట్ట, కర్నూలులో వాటరింగ్ సదుపాయం ఉన్నా జోన్ ఇవ్వకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నరసపూర్ - హుబ్లీ అమరావతి ఎక్స్‌ప్రెస్, షాలిమార్ - వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్‌లకు కూడా దిగువమెట్టలో గుంటూరు వైపు నుంచి వెళ్లేటప్పుడు వాటరింగ్ చేయడం లేదు. కాగ్ రిపోర్టు నేపథ్యంలో ఇప్పటికైనా క్విక్ వాటరింగ్ సదుపాయాన్ని నడికుడి, నంద్యాల, దిగువమెట్టలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.



రైళ్లకు చేసే క్విక్ వాటరింగ్ సిస్టం

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

మద్యం మత్తులో ఆటో నడిపిన వ్యక్తికి ఒక నెల జైలు

నరసరావుపేట లీగల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి ఆటో నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి రూ.10,000 జరిమానా విధిస్తూ స్థానిక రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఇటీవల రెండో పట్టణ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పిడుగురాళ్లకు చెందిన షేక్ హసన్‌బుడే అనే ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం రూ.10,000 జరిమానా విధించింది. చెల్లించని పక్షంలో నెలరోజుల జైలు శిక్షను విధించింది. బుడే జరిమానా చెల్లించలేకపోవడంతో జైలు శిక్ష నిమిత్తం సబ్ జైలుకు తరలించారు.

క్లుప్తంగా...

● నరసరావుపేట రూరల్, ఆగస్టు 23, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకాని గ్రామానికి చెందిన దండా సత్యనారాయణ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు 15లక్షల రూపాయలతో ఆయన తల్లిదండ్రుల స్మారకార్థం కళా వేదిక నిర్మించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు.

● మండలంలోని కాకాని గ్రామానికి చెందిన దండా శ్రీనివాసరావు నరసరావుపేట తహసీల్దార్ కార్యాలయానికి సుమారు రూ.30 వేల విలువైన స్కానరును బహూకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

● నర్సరావురావుపేట లీగల్: స్పేస్ డేను పురస్కరించుకొని శనివారం పట్టణంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ నాగోతు ప్రకాష్ రావు, ఎన్ఈసీ చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరావులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చిలకలూరిపేట శాఖ ఆధ్వర్యంలో రైతుబజార్ పక్కనున్న సీపీటీ బ్లడ్ సెంటర్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరుగురు పురుషులు, ముగ్గురు స్త్రీలు రక్తదానం చేశారు. ఆదివారం, సోమవారం కూడా ఈ శిబిరం కొనసాగుతుందన్నారు.

● నరసరావుపేట టౌన్: మండలంలోని శ్రీమహాంకాళీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1,01,116ల చెక్కును శనివారం ఈవో నలబోతు మాధవీదేవికి అందజేశారు. నరసరావుపేటకు చెందిన పూనూరి కోటిరెడ్డి, రమాదేవి దంపతులు, వారి కుమారుడు వేణుగోపాలరెడ్డి, కుమార్తె ప్రియాంక ఈ విరాళాన్ని అందజేశారు.

● నరసరావుపేట కల్చరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇండియా స్కిల్ కాంపిటీషన్ - 2025 గోడపత్రికను శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ గొప్ప అవకాశాన్ని జిల్లాలోని యువతీ, యువకులు వినియోగించుకోవాలన్నారు. పోటీలు జిల్లా, జోన్, రాష్ట్ర స్థాయి. ప్రాంతీయ, ప్రీ-నేషనల్, జాతీయ, అంతర్జాతీయస్థాయిలలో ఉంటాయని చెప్పారు. వివరాలకు 9988853335 నెంబరులో సంప్రదించాలని కోరారు.

కోలాహలంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీలు , కార్యక్రమాలు కోలాహలంగా జరిగాయి. వినుకొండలో శనివారం జరిగిన స్వచ్ఛతా ర్యాలీలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను శుభ్రం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి బోసు బొమ్మ సెంటర్, పాత శివాలయం మీదుగా విద్యార్థులతో నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఇందులో భాగస్వామ్యం అవుతున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధిస్తేనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించినప్పుడే స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారమవుతుందన్నారు. మన పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించుకోగలుగుతామన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చెత్త నుంచి సంపద సృష్టించే వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్లు పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న పోలీస్ సిబ్బంది

● నరసరావుపేట లీగల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసులు నిర్వహించారు. జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చెట్లు నాటడం, స్టేషన్ పరిసరాలు శుభ్రం చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. వడ్లమూడివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాధ్యూబాబు పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.

ఘనంగా టంగుటూరి జయంతి



టంగుటూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట లీగల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను శనివారం పల్నాడు జిల్లా ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు టంగుటూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమంలో ఆయన పాత్రను రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సంతోష్, ఏఆర్ ఏఎస్పీ సత్తిరాజు, ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీరెడ్డి, ఎస్‌బీ సీఐ సురేష్‌బాబు, వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్ ఎంపీ ఆర్ఐ కృష్ణ, అడ్మిన్ ఆర్ఐ రాజా సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలను దుర్వినియోగం చేయకూడదు

● ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మధుస్వామి

రొంపిచర్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): చట్టాలను దుర్వినియోగం చేయరాదని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మధుస్వామి శనివారం తెలిపారు. మండలంలోని అన్నవరం గ్రామంలో మండల న్యాయాధికార కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, గృహ హింస చట్టాల గురించి వివరించారు. చట్టాలను అడ్డు పెట్టుకొని కావాలని ఎవరిపై ఫిర్యాదులు చేయరాదన్నారు. గతంలో లాగా కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో డీఎస్పీ స్థాయి అధికారి విచారణ చేస్తారన్నారు. గృహ హింస చట్టం గురించి వివరించారు. అందరూ సత్ ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండి నిర్మల, సీఐ రామకృష్ణ, ఎస్ఐ మణికృష్ణ, ఎంపీడీవో మాథ్యూబాబు, న్యాయవాదులు ప్రసాదు, ఏడుకొండలు, వీఆర్వో మహంకాళి సాంబశివరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

2003 డీఎస్సీ వారికి కేంద్ర మెమో57ను అమలు చేయాలి

● ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌బాబు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 27ను అనేక ఇతర రాష్ట్రాల వలె అమలు చేసి పాత పెన్షన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ సంపత్ బాబు శనివారం డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబరు 1కి ముందే నోటిఫికేషన్ ఇచ్చినందున కొత్త పెన్షన్ విధానంలోకి వారిని తీసుకురావడం సహేతుకం కాదన్నారు. ఈ విషయం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మెమో 57 విడుదల చేసి అనేక రాష్ట్రాలలో అటువంటి వారికి పాత పెన్షన్ వర్తింపజేసారని గౌరవ అధ్యక్షుడు పమ్మి వెంకటరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గత ప్రభుత్వం ఈ విషయమై అనేక సార్లు ట్రెజరీ అధికారుల ద్వారా అటువంటి వారి వివరాలు సేకరించి చివరకు కేవలం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే మెమోను అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులపై దుర్మార్గం చేసిందన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు ఈ నెల 25న విజయవాడ ధర్నా చౌక్‌లో తలపెట్టిన మహాధర్నాకు ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.

టీడీపీ ఎస్టీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ టీడీపీ ఎస్టీ కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా వడితే అంజినాయక్, ప్రధాన కార్యదర్శిగా ముకరి నాగేంద్రబాబులు ఎన్నికయ్యారు. ఎన్నిక కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు పాల్గొన్నారు.

అసెస్‌మెంట్ బుక్‌లైట్ విధానాన్ని రద్దుచేయాలి

● యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దుకూరి మోహనరావు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే అసెస్‌మెంట్ బుక్‌లెట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దుకూరి మోహనరావు డిమాండ్ చేశారు. శనివారం నరసరావుపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ బోధనేతర పనుల నుంచి పూర్తిగా మినహాయించాలని, ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల విధానాన్ని పాత పద్ధతిలోనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

టిడ్కో గృహాలను త్వరగా అందజేయాలి

● కలెక్టర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు వినతి

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): టిడ్కో గృహ సముదాయం లబ్ధిదారులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కలెక్టర్‌ను కోరారు. శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ విప్పర్ల, కొత్తపల్లి రహదారుల నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. కలెక్టర్ అరుణ్‌బాబు స్పందిస్తూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వీలైనంత్వరగా అందించేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో రంగిశెట్టి రామకృష్ణ, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా డీజే సౌండ్స్ వాడొద్దు: తహసీల్దార్

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగ సందర్భంగా అనుమతి లేకుండా డీజే సౌండ్స్ ఉపయోగించవద్దని చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్ శనివారం చెప్పారు. చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని డీజే బాక్సుల యజమానులను పోలీసులు తహసీల్దార్ షేక్ హుస్సేన్ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ అధిక శబ్దంతో వృద్ధులు, పిల్లలకు ఇబ్బందులు కలిగించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే యజమానులు కేవలం అనుమతిపొందిన శబ్ద పరిధిలోనే డీజేలను వాడాలన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నేడు మార్కెట్ యార్డు నూతన కమిటీ పదవీ స్వీకారం

● టీడీపీ నాయకుల భారీ ర్యాలీ

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మార్కెట్ యార్డు నూతన కమిటీ సభ్యులు ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా ఉన్న పాత మార్కెట్ యార్డులో జరిగే కార్యక్రమంలో పదవీ స్వీకారం చేస్తారు. యార్డు చైర్మన్‌గా చెందిన షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్‌గా పిల్లి కోటేశ్వరరావు, కమిటీలోని ఇతర సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా గుర్రాల చావిడి వద్ద నుంచి ప్రారంభించి మార్కెట్ యార్డు వరకు టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

30, 31న న్యాయవాదుల రాష్ట్ర మహాసభలు

వినుకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను ఈ నెల 30, 31 తేదీలలో గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞానం మందిర్‌లో జరగనున్నాయని వినుకొండ న్యాయవాద సంఘం అధ్యక్షులు మీసాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ భవనంలో మహాసభల వాల్ పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు.

సెప్టెంబరు 13న జాతీయ మెగాలోక్ అదాలత్

వినుకొండ టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సెప్టెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఎఫ్‌ఏసీ చైర్మన్, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు న్యాయమూర్తి ఆర్.ఆశీర్వాదం పాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు.

కారు షెడ్‌లో అగ్నిప్రమాదం

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో శనివారం ఒక కారు షెడ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. కారు షెడ్‌లోని ఒక కారు పూర్తిగా తగలబడింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.



చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

30మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను, ఎల్‌వోసీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అందచేశారు. తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో 30మందికి రూ.13.65లక్షల విలువైన చెక్కులు, మరో ముగ్గురికి రూ.5.లక్షల విలువైన ఎల్‌వోసీలను ఆయన అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, యడ్లపాడు మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, జిల్లా రైతు నాయకులు వీరారెడ్డి, గంగా శ్రీనివాసరావు, పోపూరి రాఘవయ్య పాల్గొన్నారు.



చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షించి సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రజలు తమ చుట్టూఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఒకరికొకరు పోటీ పడాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం కోరారు. పట్టణంలోని 7వ వార్డులో స్థానిక మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీని ఆయన ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్థానిక మున్సిపల్ సిబ్బంది చెత్త తొలగింపు, డ్రెయిన్లకు శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, దోమలు వృద్ధిచెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పట్టణంలోని ఖాళీ స్థలాల్లో మురుగు, చెత్త లేకుండా చూడాలని ప్రత్తిపాటి సిబ్బందిని కోరారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా చుట్టూ ఉండే పరిసరాలను, వీధుల్ని శుభ్రంగా ఉంచాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త, వ్యర్థాలు వేయడం మానేయాలన్నారు. ప్రజలు తమ ఆలోచనలు మార్చుకోకుంటే ప్రభుత్వ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, అర్బన్ సీఐ పి.రమేష్, పట్టణ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, జనసేన నాయకులు పెంట్యాల బాలాజీ, వార్డు కౌన్సిలర్ చెవిటిగంటి పార్వతి పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

చిలకలూరిపేట: పుట్టుకతోనే అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారుల ఆరోగ్య రక్షణార్థం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ స్కూలులో దివ్యాంగ చిన్నారుల కోసం పాఠశాల విద్యాశాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. చిన్నారులకు వైద్యసేవలు అందించడం కోసం ఢిల్లీ నుంచి వచ్చిన వైద్యబృందానికి అభినందనలు తెలిపారు. చిన్నారుల ఆలనాపాలనా చూసే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే, వెంటనే స్పందించి ప్రభుత్వపరంగా అండగా నిలుస్తానన్నారు. మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, వార్డు కౌన్సిలర్ చెవిటిగంటి పార్వతి, సీనియర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన అనుచరులు 20 మందిపైన వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసులు పెట్టిన రెండు కేసులకు సంబంధించి శనివారం చిలకలూరిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణకు హాజరయ్యారు. 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో ప్రత్తిపాటి పిలుపు మేరకు జాతీయ రహదారిపై తిమ్మాపురం వద్ద ధర్నా చేశారని యడ్లపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. వీరంతా ఈ కేసులో కోర్టుకు హాజరయ్యారు.



దివ్యాంగ చిన్నారుల ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పేరేచర్ల - కొండమోడు జాతీయ రహదారి వల్ల నష్టపోతున్న బాధిత రైతులందరికీ న్యాయమైన పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాధిత రైతులతో కలిసి కలెక్టర్ పి.అరుణ్‌బాబుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం వల్ల వందలాది పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన రైతులు ప్రజలు నష్టపోతున్నారని, ప్రధానంగా వ్యవసాయ భూములు, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు నష్టపోతున్నారన్నారు. ప్రజోపయోగ సర్వీసుల పేరుతో రైతుల, పేదల ప్రయోజనాలను గాలికి వదిలేయడం ప్రభుత్వానికి సరైనది కాదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్మించే ప్రజాప్రయోగ ప్రాజెక్టుల కింద నష్టపోయే బాధితులకు సంతృప్తికరంగా పరిహారమిచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.మహేష్, బాధిత రైతులు చుక్కపల్లి శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, డి.నరసింహారావు, మల్లంపూడి వెంకట్, జంపని అరవింద్, వెంకటస్వామి, సంగెపు శ్రీనివాసరావు, కందుల రామకృష్ణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య



హత్యా స్థలంను పరిశీలిస్తున్న పోలీసులు

బొల్లాపల్లి, గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వివాహేత సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడు, ప్రియురాలు కలిసి భర్తని హతమార్చిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గోరంట్లకు చెందిన మున్నంగి ప్రదీప్‌ను గోరంట్ల మేరీ ప్రియనగర్‌కు చెందిన యాదాల సాంబశివరావు హత్య చేశాడు. నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. పోలీసుల కథనం మేరకు.. సాంబశివరావుకు గోరంట్లకు చెందిన మున్నంగి మరియమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. మరియమ్మ భర్త బేల్దారి ప్రదీప్ మద్యానికి బానిసై ఆమెను ఇబ్బంది పెడుతున్నాడు. దీంతో భర్త అడ్డు తొలగించమని ప్రియుడు సాంబశివరావును కోరింది. దీంతో ఈ నెల 20న సాంబశివరావు ప్రదీప్‌కు ఫోన్‌చేసి వెనిగళ్ళలో ఇంటికి రేకులు వేయాలంటూ ప్రదీప్‌ను ఆటోలో ఎక్కించుకొని మద్యం తాగించాడు. అనంతరం బొల్లామండలంలోని వెల్లటూరు వెళ్లే రోడ్డులో నెహ్రూసాగర్ తండా వైపు తీసుకువెళ్లి ప్రదీప్ మెడకు ఉరి బిగించి హత్య చేసి, మృతదేహాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు. అనంతరం నిందితుడు భయంతో.. నేరుగా గోరంట్ల వీఆర్వో సెబాస్టియన్‌ను కలసి లొంగిపోయాడు. వీఆర్వో ఫిర్యాదుమేరకు నల్లపాడు పోలీసులు హత్య కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు. సాంబశివరావు, మరియమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఎన్ఎస్‌పీ కాలువపై ఉన్న తీగలను తొలగించాలి



తీగలను చూపుతున్న నాయకులు, రైతులు

వినుకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విఠంరాజుపల్లి- బ్రాహ్మణపల్లి మధ్య ఉన్న ఎన్ఎస్‌పీ కాలువపై కరెంటు స్తంభం తీగలు ఉండటం వలన ప్రమాదకరంగా ఉందని, వాటిని తొలగించాలని రైతులు, ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో విద్యుత్ అధికారులు స్తంభం పడిపోకుండా రిపేరు చేయించి తీగలు వదిలివెళ్ళారన్నారు. తక్షణమే తీగలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, పగడాల చిన్నకోటిరెడ్డి, కంతా రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పూర్వవిద్యార్థికి డీఎస్సీ-2025 మేథమేటిక్స్‌లో మొదటి ర్యాంకు



నాగశ్రీవల్లిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కృష్ణవేణి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ఎ.నాగ శ్రీవల్లి డీఎస్సీ-2025 ఫలితాలలో గుంటూరు జిల్లా పరిధిలో మేథమేటిక్స్‌లో మొదటి ర్యాంకు సాధించిందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఏపీ మెగా డీఎస్సీ-2025లో మొదటి ర్యాంకు సాధించిన ఏ నాగశ్రీవల్లి 2017-20 బ్యాచ్‌లో బీఎస్సీ ఎంపీసీ కృష్ణవేణి కళాశాలలో చదివిందన్నారు. అదేవిధంగా డీ సౌజన్య, ఈ ఈశ్వరిలు పీఈటీ విభాగంలో మంచి ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో టీపీవో ఎం.బాలకోటేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ వై.యోగేశ్వరరావు, సుమలత, చెన్నకేశవులు, పాల్గొన్నారు.



ప్రత్యేకపూజల్లో పాల్గొన్న భక్తులు, ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శని ఆలయంలో ప్రత్యేక పూజలు

వినుకొండ టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట రోడ్డులోని శ్రీ జేష్ఠ లక్ష్మీ సమేత శ్రీశనైశ్చరస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాస శనివారం, శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 19రకాల విశేష ద్రవ్య అభిషేకాలు, విశేష తైలాభిషేకాలు నిర్వహించారు. ఆదిత్యాది నవగ్రహ హోమంలో భాగంగా శని దేవునికి 190సార్లు ప్రత్యేక హోమబీజ మంత్ర హవిస్సులు ఇచ్చారు. 1008 నామాల సహస్ర నామార్చన, తిల అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి

బొల్లాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.సీతారామయ్య మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బత్తి రాములు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ...

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాయుడు వాసు పాల్గొని మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు స్వయం కృషితో చదువుకుని న్యాయవాది వృత్తి చేపట్టారన్నారు. ఆ వృత్తిలో సంపాదించినదంతా స్వాతంత్ర్య ఉద్యమంలో పోగొట్టుకుని, అత్యంత దయనీయంగా చనిపోయాడన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, సభ్యులు వడ్లన సతీష్ చంద్ర, దాసరి మనోజ్ కుమార్, బెజ్జం రవి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు పాల్గొన్నారు.

సరికొండపాలెంలో రీ సర్వే పూర్తి

బొల్లాపల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సరికొండపాలెం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే పూర్తయినట్లు తహసీల్దార్ ఏ సుధాకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సరికొండపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు గ్రామంలో 2600 ఎకరాల్లో రీ సర్వే పూర్తయిందని, ఏమైనా అభ్యంతరాలు తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకోటయ్య, వీఆర్‌వోలు నరసింహారావు, రాంబాబు, సర్వేయర్లు, నీటి సంఘం అధ్యక్షులు కామిశెట్టి ఏడుకొండలు, రైతులు పాల్గొన్నారు.

పురుగు మందుల షాపుల్లో అధికారుల తనిఖీలు



షాపుల్లో రిజిస్టర్లను పరిశీలిస్తున్న అధికారులు

వినుకొండ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల షాపులను తహసీల్దార్ సురేష్, వినుకొండ ఎస్ఐ సత్యనారాయణ, వ్యవసాయాధికారి వరలక్ష్మీ శనివారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్‌లో నిల్వలు, ఈ పోస్ మిషన్‌లో నిల్వలు, గోడౌన్‌లో నిల్వలు పరిశీలించారు. ఫారం- వో లు, స్టాక్ బోర్డులు పరిశీలించారు. రైతులకు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు విక్రయించాలని, అంతకంటే ఎక్కువగా విక్రయించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సురవరం మృతికి ప్రత్తిపాటి సంతాపం

చిలకలూరిపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సీపీఐ సీనియర్ నాయకుడు సురవరం సుధాకరరెడ్డి మృతికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం సంతాపం ప్రకటించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుంచి వచ్చి, విద్యార్థినేతగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సురవరం, జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన తీరు ఆదర్శనీయన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తనను ఆదరించిన సీపీఐలో జీవితాంతం కొనసాగిన గొప్ప నాయకుడన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, విద్యార్థులు

మాన్‌సూన్ హైజీన్ ర్యాలీ

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర హైజీన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పురపాలక సంఘం బాలుర ఉన్నత పాఠశాల నుంచి మల్లమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలగురించి తెలియజేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో యాంటీ లార్వల్ స్ప్రే నిర్వహించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో జీ రవికుమార్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా, ఆర్‌పీలు, పాఠశాల విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీటీ అండ్ ఎన్‌వీసీ కళాశాలను అభివృద్ధి చేస్తాం

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని ఎన్‌బీటీ అండ్ ఎన్‌వీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అవిందబాబు అన్నారు. శనివారం పల్నాడు రోడ్డులోని ఎన్‌బీటీ అండ్ ఎన్‌వీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలను అర్థం చేసుకోవడంతో పాటు, ఆర్ట్స్ చదివే విద్యార్థులు సివిల్స్ లక్ష్యంగా పెట్టుకొని చదవాలని సూచించారు. 2003నుంచి కళాశాల నడుస్తూ ఉన్నప్పటికి మౌలిక వసతులు అధ్యాపకుల కొరత ఉందన్నారు. త్వరలో ప్రభుత్వంతో మాట్లాడి అవసరాలన్ని తీరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్, డాక్టర్ దీప, ఖలీల్ రెహమాన్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు

ఆక్స్‌ఫర్డ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో వన మహోత్సవం

నరసరావుపేట టౌన్: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో శనివారం వన మహోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నాదెండ్లలో గ్రీన్ అంబాసిడర్లను సత్కరిస్తున్న అధికారులు

పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా భావించాలి

● తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో స్వరూపరాణి

నాదెండ్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో స్వరూపరాణిలు అన్నారు. నాదెండ్ల పంచాయతీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలం పరిశుభ్రతపై అవగాహన శనివారం కల్పించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, సీడీపీవో శాంతకుమారి, కార్యదర్శి ఎం.సుబ్బారావు, ఏపీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండల కేంద్రం నూజెండ్లలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడళ్ళల్లో నూజెండ్ల జడ్పీ పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పీ ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కే సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, సర్పంచ్ వీర్లవెంకటస్వామి, పీఆర్ ఏఈ అల్లాభక్షు, లగడపాటి సూరిబాబు, అంగన్‌వాడీలు, వైద్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

● శావల్యాపురం: విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రతపై తగిన జాగ్రత్తలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి మాన్యం రాధాకృష్ణన్ అన్నారు. స్థానిక శ్రీరామ పబ్లిక్ స్కూల్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో వర్షపునీరు నిలబడితే మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చంద్, ప్రిన్సిపల్ రత్నకుమారి, సూపర్‌వైజర్ ఏడుకొండలు, సీనియర్ అసిస్టెంట్ అయ్యన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెకండ్ హ్యాండ్స్ ఆన్‌లైవ్ సర్జికల్ వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సెకండ్ హ్యాండ్స్ ఆన్ లైవ్ వర్క్ షాప్ శనివారం రెండో రోజు నరసరావుపేట పట్టణంలోని కొండవీడు ఈఎన్‌టీ హాస్పిటల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీకి చెందిన ఈఎన్‌టీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్, మిర్యాలగూడకు చెందిన సీనియర్ ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ సుధీర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఏపీఎంసీ నుంచి అబ్జర్వర్‌గా డాక్టర్ కే శ్రీనివాస్‌రెడ్డి, క్యాంప్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, క్యాంపు కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవర్షిని, కాకినాడ నుంచి డాక్టర్ ఎం.శ్రీధర్, డాక్టర్ విష్ణురాజు, అనుభవజ్ఞులైన ఈఎన్‌టీ నిపుణులు వర్క్‌షాప్‌కు తమ సహకారం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరలు పాల్గొన్నారు.